సూర్య
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,26 ఫిబ్రవరి 2024


# రాష్ట్రంలో టీడీపీ -జనసేన కూటమి అధికారంలోకి రావడం ఖాయం



– తెలుగుదేశం పార్టీలో చేరికలు

**ఎటపాక, మేజర్ న్యూస్ :** వైసీపీ పాలనలో ప్రజలు విసిగిపోయారు అని, రాబోయే ఎన్నికలలో వైసీపీ పార్టీకి ప్రజలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముమ్వా శ్రీనివాస్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం కన్నాయిగూడెం గ్రామపంచాయతీ కొండగట్టు గ్రామం కుంజం పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం 15 కుటుంబాలు వివిధ పార్టీల నుండి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముమ్వా శ్రీనివాస్ నాయకత్వంలో రామచోట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మరియు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వంతల రాజేశ్వరి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయినారు. వారికి అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముమ్వా శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినామని అన్నారు. ఈ సందర్భంగా ముమ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలన చూసిన ప్రజలు విసిగిపోయారు అని, వైసీపీ పాలనలో అరాచకాలు, అన్యాయలు, భూ కబ్జాలు, హత్యలు తప్పా అభివృద్ధి కనిపించడం లేదు అని, రాష్ట్ర ప్రజలు, సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని కూడా కోరుకుంటారని, సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి చేసే సత్తా వున్న పార్టీ టీడీపీ పార్టీ అని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైసీపీ పార్టీకి ఓటు ద్వారా బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బండారు భద్రరావు, సీనియర్ నాయకులు సూరిశెట్టి సత్యనారాయణ, తోట రమేష్, ఐటిడిపి ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్, పసుపులేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కపిల మల్లేశ్వర స్వామి వారికి మార్చి1వ తేదీ నుండి 3 వతేదీ వరకు మహాకుంభాభిషేకం

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం లో అతి పురాతనమైన దేవాలయం ఏదైనా ఉంది అంటే అది మల్లేశ్వరంలోని శ్రీ కపిల మల్లేశ్వర స్వామి వారి ఆలయం అని చెప్పవచ్చు. ఈ ఆలయం నిర్మించి సుమారు 1100 సంవత్సరాలు పూర్తయిందని పెద్దలు చెబుతూ ఉంటారు. ఇక్కడ స్వామి వారు స్వయంభులింగంగా వెలసినట్లు పెద్దలు చెప్తూ ఉంటారు. ప్రతి సంవత్సరం గోదావరికి వరదలు వచ్చినప్పుడు స్వామివారి గర్భాలయంలోకి గోదావరి వరద నీరు వచ్చి స్వామివారి పాదాలకు అభిషేకం చేయటం ఇక్కడ విశిష్టత ఇన్ని విశిష్టతలు కలిగిన కపిల మల్లేశ్వర స్వామి ఆలయంలో మార్చి 1వ తేదీ నుండి 3 వతేదీ వరకు మల్లేశ్వరం కడింపాడు పిట్టల వేమవరం అన్నవరప్పాడు గ్రామస్తుల సహకారంతో శ్రీ కపిల మల్లేశ్వర స్వామి వారికి మహాకుంభాభిషేకం నిర్వహించ తలపెట్టామని ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఉగ్గిరాల సత్య హరినాథ్ తెలియజేశారు. ఈ మహా కుంభాభిషేక పర్వదినాలు మూడు రోజులు సాయంత్రం సమయంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు ఉంటాయని ఆయన తెలియజేశారు. శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ మరియు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరావు గారి దివ్య ఆశీస్సులతో ఈ మహా కుంభాభిషేక ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలియజేశారు . మార్చి ఒకటో తేదీ శుక్రవారం ఉదయం 7 గంటల నుండి యాగశాల ప్రదక్షిణం బూతబలి యాగశాల ప్రవేశం విఘ్నేశ్వర పూజ పుణ్యాహవాచనం ఆహ్వానం శ్రీ స్వామివారికి ఆశీర్వచనం




మూలమంత్ర జపాలు జరుగుతాయని మార్చి రెండో తేదీ స్థిరవారం విఘ్నేశ్వర పూజ గవ్యాంత మర్ధనలు వాస్తు పూజ వాస్తు హెూమం శివకుంబాది అష్టోత్తర శతకలశ స్థాపన తత్కాలసాధిస్తాన దేవతా హెూమాలు పారాయణం జపములు యాగసాలార్చన సజ్జోజాతాది పంచ బ్రహ్మమూర్తి హెూమము పంచత్ర హెూమాలు అష్టోత్తర శతకల అధిష్టాన దేవత హెూమాలు శ్రీ స్వామి వారికి పూజ నీరాజనం మంత్ర పుష్పాలు ఆశీర్వచనం జరుగునని సాయంత్రం ఏడు గంటలకు పురాణ ప్రవచనాలు జరుపబడునని మార్చి మూడో తేదీ ఆదివారం మహాకుంభాభిషేకం పూర్ణాహుతి ఆచార్య పూజ అగ్ని ఉద్వాసన శివపార్వతుల శాంతి కళ్యాణం కంకణ విమోచన యజమానులకు సనాతన నూతన వస్త్రాలు ఇచ్చుట ఆశీర్వచనం పండిత సత్కారాలతో ఈ కార్యక్రమాలు ముగుస్తాయని తదుపరి ఉదయం 11 గంటల నుండి భారీ అన్న సమారాధన కార్యక్రమం జరుపబడునని ఆయన పేర్కొన్నారు. అదే రోజు రాత్రి 7 గంటలకు పురాణ ప్రవచన కార్యక్రమాలుజరుపబడతాయన్నారు. ఈ కార్యక్రమాలన్నీ వైకాగమ సరస్వతి వైకాక బ్రహ్మ ఆగమ శిరోమణి శ్రీ పూజ్యం విశ్వనాథ శర్మ మరియు సువర్ణ సమతలాట గ్రహీత వైకాగమ విశారద బ్రహ్మశ్రీ వేలవలపల్లి సోమేశ్వర శర్మ వారి పరివేక్షణలో జరుపబడుతుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ నిడదవోలు శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు మార్గాన భరత్ రామ్ స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ తదితరులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారని ఆయన అన్నారు. పరిసర గ్రామాల ప్రజలందరూ స్వామివారి ఈ మహా కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రైతులను మోసం చేసిన ఒరిస్సా ముద్దాయిలకు 14 రోజుల-రిమాండ్



**అల్లవరం, మేజర్ న్యూస్ :** ఉప్పలగుప్తం మండలం యస్. యానాం గ్రామానికి చెందిన పినిశెట్టి బాబీ అనే రైతుతోపాటు పరిసర ప్రాంత రైతుల నుండి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన చందన్ కాలసి మరియు సంజయ్ కాలసి అను ఇద్దరు వ్యక్తులు అధిక మొత్తంలో చేపలు కొని సుమారు ఒక కోటి రూపాయలు వరకు డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారంటూ అల్లవరం పి.ఎస్.లో కేసు నమోదైంది. ఈ కేసు నమోదు చేసినప్పటినుండి ఇద్దరు ముద్దాయిలు పరారీలో వున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా అమలాపురం రూరల్ సిఐ పి.వీరబాబు నేతృత్వంలో అల్లవరం ఎస్సై జి.హరీష్ కుమార్ సదరు ముద్దాయిలను ఒరిస్సా వెళ్ళి చాకచక్యంగా పట్టుకుని, అరెస్టు చేసి, కోర్టులో హాజరు పర్చినారు.

ఈ కేసులో కోర్టు వారు ముద్దాయిలకు 14 రోజులు రిమాండ్ విధించినారు. ముద్దాయిల దగ్గర నుండి ఒక ఆడి కారు నెంబర్ ఒడి 02 ఎక్యూ 4035 కేసు దర్యాపులో భాగంగా సీజ్ చేయడమైనదని రూరల్ సిఐ వీరబాబు తెలిపారు.ఈ కేసులో ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేసిన అల్లవరం ఎస్సై జి.హరీష్ కుమార్‌ని మరియు వారి సిబ్బందిని అమలాపురం డిఎస్పి మరియు జిల్లా ఎస్పి అభినందించారు.

## 9వ వార్డులో రాజబాబు ఆధ్వర్యంలో 107వ రోజు మహాసంకల్ప యాత్ర



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అమలాపురం పట్టణంలో నల్ల గార్డెన్స్ తొమ్మిదో వార్డులో అమలాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో 107వ రోజు మహాసంకల్ప యాత్రను నిర్వహించారు. అనంతరం రాజబాబు వార్డ్ కౌన్సిలర్ గోలకోటి విజయలక్ష్మితో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించారు. నియోజకవర్గంలో ఎన్నో ప్రజా సమస్యలను మహాసంకల్ప యాత్ర ద్వారా తెలుసుకున్నామని, జనసేన పార్టీ అధికారంలోకి రాగానే అన్ని సమస్యలు పరిష్కరించే విధంగా బాధ్యత తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిబత్తుల వరలక్ష్మి, గండి హారిక, గొల్లకోటి విజయలక్ష్మి, ఈతకోట రవి నాని, కారం వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మట్టపర్తి సాయిబాబా, నల్ల వెంకటరమణ, నల్ల సుబ్బరాజు, నందులు సత్తిబాబు, నందులు నారాయణ, గ్రంధి బాలాజీ, నల్ల చిన్ని, మోటూరి రాజ్యలక్ష్మి, చిట్టితల్లి, సాయిదేవి, నల్లా సత్యవేణి, నల్లా రాజీ, వర్రే నాగమణి, నల్లా సంతోషి, పెద్దిరెడ్డి జగదీశ్వరి, గొల్లకోటి హారిక, మోటూరి విజయ, పుష్ప, రత్న, సుంకర అరుణ, అల్లవెల్లి సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఇల్లు స్థలాలు చూపించండి



**అల్లవరం,మేజర్‌న్యూస్ :** ప్రతి పేదవాడికి సొంత ఇళ్ల స్థలం ఉండాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలు కేటాయించారు. ఇళ్ల స్థలములు కొనుగోలు చేసి పేదలకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయించి ఇళ్ల స్థలాలు అందించాలని రెవెన్యూ అధికారులకు జారీ చేశారు. అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామంలో ఇళ్ల స్థలములు కొనుగోలు చేశారు. లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చారు. అయితే నేటికీ ఏడాది కావస్తున్నా జగనన్న లబ్ధిదారులకు ఇళ్ల స్థలములు ఎక్కడ ఉన్నాయో లబ్ధిదారులకు ఇప్పటివరకు చూపించలేదు. సరిహద్దులు కూడా ఏర్పాటు చేయలేదు. సరిహద్దులు ఏర్పాటు చేయడానికి రాళ్లు తెచ్చి ఒక పక్కన పెట్టారే తప్ప ప్రభుత్వ లక్ష్యాన్ని రెవెన్యూ అధికారులు నీరు కారుస్తున్నారని పట్టాదారులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తాసిల్దార్, స్పందించి పేదలకు ఇల్లు స్థల ములు లబ్ధిదారులకుచూపించి సరిహద్దు ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.

## అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయం వద్ద నిర్మిస్తున్న అన్నదాన భవన నిర్మాణానికి ఆదివారం సత్తుపల్లికి చెందిన లింగల వెంకట రమేష్ రూ. 50, 116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్,కమిటీసభ్యులు,సిబ్బంది చిత్రపటాన్ని అందించారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వైసీపీ ప్రజా వ్యతిరేకపోరు యాత్ర



**చింతూరు, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వైసీపీ ప్రజా వ్యతిరేకపోరు యాత్ర చింతూరు మండలంలో మండల ప్రెసిడెంట్ చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈమేరకు మండలంలోని చదలవాడ, చౌలూరు, కొత్తపల్లి, గూడూరు గ్రామాల్లో పోరు యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ వైఫల్యాలను ఎండగడుతూ కరపత్రాలను పంచారు. ఆ కరపత్రంలో విలీన మండలాల్లో (రాష్ట్రంలో) పేదలకు రూ.1 కిలో బియ్యం ఇవ్వటం మానేశారన్నారు. కేంద్రం ఉచిత బియ్యాన్ని మాత్రమే ఇస్తున్నారనీ పేర్కొన్నారు. పోలవరం నిర్వాసితులకు ఇస్తానన్న రూ.5 లక్షలు, నష్టపరిహారం, ప్యాకేజీ ఇవ్వలేదనీ పేర్కొన్నారు. అలాగే ఐ.టీ.డీ.ఏ.కి గ్రామ పంచాయితీ, మండలాలకు వచ్చే నిధుల్ని ఆపేశారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రాష్ట్రం ద్వారా ఇవ్వాల్సిన ఋణసౌకర్యం రద్దు చేశారని పేర్కొన్నారు. వరద సమయంలో రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వటంలో విఫలం అయ్యారని, 45సం.లకే ఎస్సీ, ఎస్టీలకు పింఛన్ ఇస్తానన్న వాగ్దానం మర్చిపోయారని, ఏజెన్సీలోనే గిరిజన నిరుద్యోగులకు ఏజన్సీ డీఎస్సీ గాని ఖాళీ ఉద్యోగాలు ఇంత వరకు భర్తీ చేయలేదన్నారు. కేంద్రం ద్వారా రైతాంగానికి ఇస్తున్న 90శాతం సబ్సిడీ డ్రిప్స్ స్కీమ్ రద్దు చేశారని పేర్కొన్నారు. అలాగే కేంద్రం ప్రజలకు ఇచ్చిన రూ.25 లక్షల ఇళ్ళు పేదలకు కట్టలేకపోయారనీ దుయ్యబట్టారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, అంగన్వాడీ, హెల్త్ వర్కర్లకు మొండి చేయి చూపారన్నారు. అలాగే బీజేపీ మోదీ ప్రభుత్వం విజయాలను విస్తృతంగా ప్రచారం చేశారు. భారత ప్రథమ పౌరురాలిగా ఎస్టీ మహిళను నియమించటం, పేదలకు నెలకు 25 కిలోల బియ్యం ఉచితంగా ఇవ్వటం, ప్రతి రైతుకు ఏడాదికి రూ.6 వేల ఆర్థిక సహాయం చేయడం, గత 10 ఏళ్లుగా ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు ఇవ్వటం, మరుగుదొడ్లు ఇవ్వటం, దేశవ్యాప్తంగా కోటి ఇళ్ళకు సోలార్ ల ద్వారా ఉచిత విద్యుత్ ఇవ్వటం, ప్రతి వ్యక్తికి ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా రూ.5లక్షల ఆరోగ్య సదుపాయయం కల్పించడం, పోలవరం నిర్వాసితులకు నిధులు కేటాయించటం, దేశవ్యాప్తంగా వైద్యరంగం, రహదారులు, గృహనిర్మాణం, రైల్వేల అభివృద్ధి చేయుటం, 10ఏళ్లుగా అవినీతి లేని మోడీ పరిపాలన చేయడం, అలాగే కరోనా కష్టసమయంలో దేశ ప్రజల్ని ఆర్థిక పరిస్థితిని కాపాడటం, ప్రపంచ దేశాలలో భారత కీర్తి ప్రతిష్టలు పెంచడం, చిరకాల హిందువుల కోరిక అయిన రామాలయ నిర్మాణం చేయటం, మహిళా రిజర్వేషన్లు అమలుకు చట్టం చేయడం, త్రిపుల్ తలాక్:, 370 ఆర్టికల్‌ని రద్దు చేయడం, మహళలకి '0' వడ్డీకి ఋణసౌకర్యం కల్పిచడం తదితర కార్యక్రమాలపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డీవీఎస్ రమణారెడ్డి (చిట్టిబాబు), కట్టం ముత్తయ్య, సవలం వీర్రాజు, కట్టం సింగయ్య, ఇరప శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పర్యాటకుడి మృతి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** 'గుడిసె' పర్యాటక ప్రదేశాలకు స్నేహితులతో కలిసి వెళ్లి, తిరిగి వస్తుండగా మార్గం మధ్యలో ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందిన విషాద సంఘటన జరిగింది. మారేడుమిల్లి మండలం వేజువాడ గ్రామ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. ద్విచక్ర వాహనం నడుపుతుండగా వాహనం ఎదుటి టైరు ప్రమాదవశాత్తు పేలడంతో ఈ ప్రమాదం జరిగింది. తుని గ్రామానికి చెందిన యువకుడు పవన్ రత్నాకర్ (22) ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, వెంటనే మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

అయితే వైద్యం అందిం చేలోపే రత్నాకర్ మృతి చెందినట్లు సమాచారం అందింది. స్నేహితులతో కలిసి గుడిసె పర్యాటక ప్రాంతానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మారేడుమిల్లి పోలీసులు ఈ మేరకు కేసు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 12వ డివిజన్‌లో జనసేన 'యుద్ధానికి మేము సిద్ధం' కార్యక్రమం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో డివిజన్ ఉపాధ్యక్షుడు కాండ్రేగుల సతీష్ (రాజ్ బిళ్ళ) ఆధ్వర్యంలో స్థానిక 12 వ డివిజన్ పర్లిపేట రామాలయం చెత్త పన్ను నుండి విముక్తికై యుద్ధానికి మేము సిద్ధమే అనే కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఇక్కడ ఇంతమంది మహిళలు నోట ఒకటే మాట చెత్త మీద పన్ను మాకొద్దు చెత్త ప్రభుత్వం మాకొద్దు అని అంటూ సిద్ధం అని ఎందుకు అంటున్నారంటే దోపిడీ చేస్తున్న ద్వారంపూడిని దోపిడీ చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని దింపేందుకు సిద్ధం అని అంటున్నారన్నారు. వీళ్ళు కష్టపడి సంపాదించుకున్న ప్రతి రూపాయినీ కూడా ఈప్రభుత్వం దోచుకుంటోందనీ పేదలని కూడా చూడకుండా ప్రభుత్వం వీళ్ళ మీద అరవై రూపాయల నెలసరి చెత్తపన్ను వేస్తూ వ్యాపారం చేస్తోందనీ వ్యక్తపరచడానికి తీవ్ర భయాందోళన చెందుతున్నారన్నారు. ఇంక కేవలం సుమారు నలభై రోజులు మాత్రమే వీరికి సమయం ఉందనీ ఆతరువాత జనసేనపార్టీ తెలుగుదేశంల ఉమ్మడి ప్రభుత్వం రాబోతోందనే వస్తోందనీ మళ్ళీ మంచిరోజులు వస్తున్నాయనీ, ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు సిద్ధం అని స్థానికులతో కలిసి నినదించారు.ఈ కార్యక్రమంలో సిటీ జెనరల్ సెక్రటరీ సరగడ రమణా రెడ్డి, కుందు సతీష్, ఎస్.కె.జాఫర్, పొట్టి సతీష్, పొట్టి ఇంద్ర, చంతపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## గోడి గురుకుల పాఠశాలల్లో ఇంటర్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ




**అల్లవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం (ఎస్/16), అల్లవరం మండలశాఖ వారు సమాకూర్చిన పరీక్ష సామాగ్రిని గోడి గురుకుల పాఠశాలల్లో (బాయ్స్ & గర్ల్స్) ఇంటర్ చదువుచున్న 190 మంది విద్యార్థులకు అందజేశారు.

సంఘ మండల శాఖ అధ్యక్షులు ఉప్పే నరసింహారావు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తుల నకులరాజు ప్రసంగిస్తూ విద్యార్థులు మార్చి 1వ తేది నుండి జరిగే సంవత్సరాంతపు పరీక్షలలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

మొదటగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలంకరణ చేసి ప్రార్థన గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మోసుగంటి గంగయ్య మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు మోసుగంటి వెంకటేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు, కోశాధికారి సాధనాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బత్తుల రమేష్ బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గెడ్డం ప్రదీప్,మండల ప్రధాన కార్యదర్శి జనపెళ్ల లోవరాజు, ట్రెజరర్ మెండు రాజేష్ బాబు, కారుపల్లి కళ్యాణబాబు, కొనుకు రత్నంరాజు, మేడిది సుభాష్, మధుర లక్ష్మణ్ బాబు, కొనుకు శ్రీనివాసరావు, గుత్తాల వెంకటేశ్వరరావు, నామాడి వెంకట్, గర్ల్స్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, బాయ్స్ ప్రిన్సిపల్ నక్కా శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆశయ సాధన లక్ష్యంగా పనిచేస్తా...

– పిఠాపురం జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ ఆధ్వర్యంలో పిఠాపురం మండలం కోలంక గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నందు కోలంక గ్రామ ప్రజలు మరియు పరిసర ప్రాంతాల నుండి సుమారు 600 మంది వైద్య సేవలు ఉచితంగా అందించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నందు బిపి, షుగర్ ఆక్సిజన్ మొదలగు పరీక్షలు నిర్వహించి సంబంధిత వైద్యులచే జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిషన్, గైనకాలజిస్ట్, మొదలగు డాక్టర్ లచే ఉచిత సేవలు అందించారు. నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చేతుల మీదుగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ గారు వైద్యరంగంలో ఉంటూ అనేక మంది పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ... జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా... సేవా దృక్పథంతో అనేక మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగిందని, అనేకమంది ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరంల ద్వారా...

సేవలను ఉపయోగించుకుని ఉచితంగా మందులు కూడా పొందడం జరిగిందన్నారు. ముందు ముందు కూడా అనేక ఉచిత మెడికల్ క్యాంపుల ద్వారా నియోజకవర్గంలో పలు ప్రాంతాలకు వెళ్లి సేవలు అందించడం జరుగుతుందని డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు మిరియాల మంగరాజు, కరెడ్ల పద్మరాజు, శీలపు అదిబాబు, నంద్యాల నాగబాబు, శ్రీపతి సుబ్రహ్మణ్యం, జన్యాసుల సుబ్బారావు, కేతినీడి గౌరీనగలక్ష్మి, రాలింగి సుబ్రహ్మణ్యం, కారణం హరీష్, నర్ల సతీష్, మిరియాల సందీప్ గారు, నంద్యాల మణికంఠ, నంద్యాల సురేష్, చెల్లపు ఏసుబాబు, మాజీ సర్పంచ్ గరగా సత్యానందరావు, దుడ్డు రాంబాబు, రావుల వీరభద్ర రావు, అల్లం అయ్యప్ప, బొజ్జ గోపికృష్ణ, గొల్లపల్లి శివ, ఇంటి బాబు, వీరం రెడ్డి అమర్, మోటూరి మహేష్, మరియు జన సైనికులు పాల్గొనడం జరిగింది.

## వైసిపి ఎన్నికల పరిశీలకునిగా చెల్లుబోయిన శ్రీను



అంబాజీపేట, మేజర్ న్యూస్ : పి.గన్నవరం అసెంబ్లీ నియోజవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టి ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన చెల్లుబోయిన శ్రీనివాసరావును అంబాజీపేట వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్, వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఆంధ్రప్రదేశ్ రవాణశాఖ మంత్రి పినిపే విశ్వరూప్, అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నాడ సతీష్ లను మర్యాదపూర్వకంగా కలిసారు.

## జిల్లా క్లాస్-4 ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా 'బాలిబోయిన'

### - బాలిబోయినకు పలువురు అభినందనలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ క్లాస్-4 ఎంప్లాయిస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక ఆదివారం కాకినాడ రెవెన్యూ భవన్ నందు రాష్ట్ర కోఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి.దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ ఎన్నికలో పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో క్లాస్-4 ఎంప్లాయిగా విధులు నిర్వహిస్తున్న బాలిబోయిన గణేశ్వరరావు ఉపాధ్యక్షులుగా (ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గణేశ్వరరావును రెవెన్యూ అసోసియేషన్ నాయకులు కుమార్, ఎం.వి.భానుకుమార్, సిసి ఆనంద్, రమేష్‌కుమార్, ప్రసాద్, ఆలీషా, దయానందరాజు, సత్తిబాబు, నారాయణ, భద్రరావు, సన్యాసిరావు, శ్రీను, బాబ్జీ, తదితరులు అభినందించినవారిలో ఉన్నారు.

# రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదు

### - ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఏ మూలన చూసిన అభివృద్ధి లేదని వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనంత విధ్వంస పాలనగా మారిందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఎద్దేవా చేశారు. ఆదివారం సామర్లకోట పట్టణం 11వ వార్డు, వీరరాఘవ పురం నుండి వివిధ పార్టీలకు చెందిన 100 మంది తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప గారు తెదేపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి చినరాజప్ప గారు మాట్లాడుతూ.... వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారు. ఎవరిది అభివృద్ధి పాలనో.. ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసునని బూటకపు ప్రసంగాలు కాదు. దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలి? ఎవరి పాలన స్వర్ణయుగమో... ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దాం రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమ గురించి చెప్పడమా?

రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదు...ఏ ఊరుకెళ్లినా వైసీపీ పాలనలోని 5 ఏళ్ల విధ్వంసం కనిపిస్తోంది. వందల కోట్లు ఖర్చు





చేస్తూ.... అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతున్నారు. జగన్ నోటి నుంచి వచ్చేవి అన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు. రూ.10 ఇచ్చి రూ.100 దోచేయడం జగన్ సంక్షేమం. సహజ వనరుల దోపిడీతో, స్కాం కోసమే స్కీం పెట్టాడు. దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రి గా మారిన జగన్ కు పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిది..... అన్ని వర్గాలను మోసం చేసి జగన్ సామాజిక ద్రోహం చేస్తున్నారు. సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హతే జగన్ రెడ్డికి లేదు.టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశారు.

ఎస్.సి., ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్లించారు. చంద్రబాబు పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబ్ ప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు, నిరుద్యోగ భృతి, 1.50 లక్షల టీచర్ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, చంద్రన్న బీమా, అమరావతి, 16 లక్షల కోట్ల పెట్టుబడులు, 10 లక్షల ఉద్యోగాలు, పోలవరం గుర్తుకు వస్తాయి. జగన్ రెడ్డి పేరు చెబితే బాబాయిపై గొడ్డలి వేటు, కోడికత్తి శీను, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్ ప్రోకో, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా గుర్తుకొస్తాయి. జగన్ పేరు చెపితే అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు గుర్తుకువస్తాయి. ఇరిగేషన్ ప్రాజెక్టులను రివర్స్ చేసి, రైతుల సబ్సిడీల నిలిపివేసిన జగన్ కు అసలు రాయలసీమలో సభ పెట్టే అర్హతే లేదు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఇర్రిపాకలో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి 25 కుటుంబాలు చేరిక

### - పార్టీ కండువాలతో స్వాగతం పలికిన జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఏటివార రామాలయం వద్ద మాగాపు ఆంజనేయులు, కేసినేడి బుజ్జి, సోమిశెట్టి భగవాన్, కేశినేడి శ్రీను, కేసినేడి పెద్దకాపు, కేశినేడి వీరబాబు, కంబాల నూకరాజు, కంబాల నాగేశ్వరరావు, అడ్డాల వీరబాబు, లావేటి రామచంద్ర, అడ్డాల రాము, కేశినేని నాగేశ్వరరావు తదితర 25 కుటుంబాల వారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వీరికి నెహ్రూ పార్టీ కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నా స్వగ్రామం ఇర్రిపాకలో నన్ను ఆశీర్వదిస్తూ నా గెలుపు కోసం పనిచేయడానికి గ్రామంలో అధికార పార్టీ నుండి అనేకమంది తెలుగుదేశం పార్టీలోకి రావడం శుభ సూచకమని రేపు రాబోయే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో జగ్గంపేట నియోజకవర్గ శాసనసభ్యుడిగా గెలుపొందటానికి మీ చేరికలే విజయకి బాటని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, కుంచే రామకృష్ణ, జ్యోతుల సత్యమూర్తి, పంతం తమ్మి రాజు బాబు, జ్యోతుల బాబ్జీ, పప్పుల నూకరాజు మాగాపు శ్రీను, మేడిశెట్టి లావరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన కోసం కళాజాత కార్యక్రమం

### - జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహణ



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో గోపాలపురం, కొయ్యలగూడెం మండల కేంద్రాల్లో హెచ్ఐవి ఎయిడ్స్‌పై కళాజాత కార్యక్రమం ద్వారా ప్రజలకు ఆదివారం అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వల్ల వచ్చే పరిణామాలు, కుటుంబ విచ్ఛిన్నం, వంటి అంశాలపై అవగాహన కల్పించారు. హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ మరియు నిర్మూలనకై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. హెచ్ఐవి నిర్ధారణకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు అర్బన్ హెల్త్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఐసిటిసి సెంటర్లకు వెళ్లి రక్త పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఒకవేళ వ్యాధి నిర్ధారణ అయితే సిడి-4 కౌంట్‌తో సంబంధం లేకుండా ఏఆర్టీ మందులు వాడాలని తెలిపారు. హెచ్ఐవీ వచ్చి బాధపడేకన్నా రాకుండా చూసుకోవాలని అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని చెప్పారు. రక్త దానం చేయవలసిన అవసరం దాని వల్ల కలిగే లాభాలు పి పి టి సి టి సెంటర్స్ అలాగే టీబీ మరియు క్షయ వ్యాధి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ పొందిన కళాకారులు వీధి నాటిక ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో పాటల ద్వారా నాటికల ద్వారా హాస్యపు సన్నివేశాలతో తమ ప్రదర్శన చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారుల ఎం.కుమార్ ఎం. తిరుపతి వి.రమేష్,రాజేష్ ఎం.సాయి వాణి, రైట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొత్తపేట సీటుపై పునరాలోచించాలి

### - కొత్తపేట జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** కొత్తపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలిచే స్థితిలో ఉండగా పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీకి టికెట్ కేటాయిస్తున్నట్లు ప్రకటించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ అన్నారు. టీడీపీ, జనసేన మొదటి జాబితాలో కొత్తపేట టికెట్ టీడీపీకి కేటాయిస్తున్నట్లు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రకటించడంతో భవిష్యత్తు కార్యాచరణపై బండారు శ్రీనివాస్ ఆదివారం సాయంత్రం రావులపాలెంలోని శ్రీ కృష్ణ దేవరాయ కాపు కళ్యాణమండపంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్తపేట టికెట్ విషయంలో అధిష్టానం తీసుకొన్న నిర్ణయం నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసిందన్నారు.

కొత్తపేట టికెట్ మనదే అని పవన్ కళ్యాణ్ చెబుతూ వచ్చారన్నారు. ఇటీవల కలిసినప్పుడు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసారని, అయితే అనూహ్యంగా టికెట్ టీడీపీకి ఇవ్వడం షాక్‌కి గురి చేసిందన్నారు. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పునరాలోచన చేసి పార్టీ పరిస్థితిని, కార్యకర్తల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని కొత్తపేట నియోజకవర్గం సీటును జనసేనకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇచ్చిన హామీల కంటే ఎక్కువ అభివృద్ధి చేసిన జగన్

- ఇల్లు లేని పేదవాడు ఉండకూడదనేదే ముఖ్యమంత్రి ఉద్దేశ్యం
- చివరి వ్యక్తి వరకు సంక్షేమ ఫలాలు అందాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం
- వేళ్లచింతలగూడెంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో హోంమంత్రి వనిత



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేశారని రాష్ట్రహోంశాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా గోపాలపురం మండలంలోని వేళ్లచింతలగూడెం గ్రామంలో అర్హులైన పేదలకు ఆదివారం ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఇల్లు లేని పేదవారు ఉండ కూడదనే లక్ష్యంతో ప్రభుత్వ భూమి లేకపోయినా నిధులు వెచ్చింది ప్రైవేటు స్థలాలు కొనుగోలు చేసి ఇళ్ల పట్టాలు మంజూరు చేశారని తెలిపారు. చివరి వ్యక్తి వరకు సంక్షేమ ఫలాలు అందాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కుల,మత, పార్టీ బేధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించామని చెప్పారు. ఇళ్ల పట్టాలు మంజూరు చేయడమే కాకుండా వైఎస్సార్ కాలనీల పేరుతో అర్హులైన వారందరికీ ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. చాలా గ్రామాల్లో ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని,గృహప్రవేశాలు కూడా చేపట్టామని తెలిపారు. కొద్దిరోజుల్లో జరగబోతున్న ఎన్నికలను ధైర్యంగా ఎదుర్కొనే సత్తా తమ ప్రభుత్వానికి ఉందని చెప్పారు. అందుకే ముఖ్యమంత్రి జగన్ మీకు మేలు జరిగితేనే ఓటు వేయమని అడుగుతున్నారని గుర్తుచేశారు. తాము చేసిన అభివృద్ధి సంక్షేమమే తమను గెలిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దండే కుమార్ ఎంపీటీసి సనమండ కొండయ్య, మండల పరిషత్ అధ్యక్షుడు ఉండవల్లి సత్యనారాయణ, మాజీ సర్పంచి పిన్ననమేని వెంకటరత్నం, మండల నాయకులు వెలగా శ్రీరామూర్తి, మండల వైసీపీ అధ్యక్షులు పోతిరెడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వలంటీర్లకు సన్మాన కార్యక్రమం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం పెద్దాపురం మండలంలో 23 గ్రామాల పరిధిలో గల సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర వలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించబడునని, ఎంపి డిఓ ఎం.ఉషారాణి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె ఒక ప్రకటనలో భాగంగా తెలుపుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు, జడ్పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు,సర్పంచ్‌లు పాల్గొననున్నారని ఆమె తెలిపారు.

## రజకులకు అన్నివిధాలా అండగా ఉంటా

### - సిటీ ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి హామీ
### - కమ్యూనిటీ హాలు ప్రారంభం





**కాకినాడ, మేజర్ న్యూస్ :** రజక సామాజిక వర్గానికి అన్నివిధాలా అండగా ఉంటానని సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి హామీ ఇచ్చారు. స్థానిక 44వ డివిజన్ శారదాదేవి ఆలయం ప్రాంతంలో రూ.99.60 లక్షల నగరపాలక సంస్థ సాధారణ నిధులతో నిర్మించిన రజక కమ్యూనిటీ హాలు, గ్రౌండ్, మొదటి అంతస్తు కమ్యూనిటీ హాలును ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి ఆదివారం ప్రారంభించారు.

ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైఎస్ఆర్‌సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఎస్ఈ పి.సత్యకుమారి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ ఎంతో విలువైన స్థలాన్ని కబ్జాకు గురికాకుండా రజకులు కాపాడుకుంటూ వచ్చారని, ఆ స్థలంలో కమ్యూనిటీ హాలును నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఆ స్థలానికి ప్రహారి నిర్మించి రజకుల కోసం వృత్తిపరమైన సౌకర్యాలు కూడా కల్పించానన్నారు.

కాకినాడ చీడీలపొర ప్రాంతంలో కూడా మరో కమ్యూనిటీ హాలును నిర్మించామని, అక్కడ రూ. 35 లక్షలతో అదనపు అంతస్తు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ కాకినాడ పార్లమెంట్ జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు అల్లి రాజబాబు, డిఈ సుబ్బారావు, ఏఈ వై.నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు గూటాల రామకృష్ణ, రజక సంఘ ప్రతినిధులు పల్లంకి నూకరాజు, పొట్నూరి నారాయణరావు, గోడి వెంకట్, ఇరుసుమళ్ళ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## విజయం సాధించడం ఖాయం





**కొవ్వూరు,మేజర్ న్యూస్:**జనసేన- టిడిపి పార్టీ కలిసి పని చేస్తే విజయం సాధించడం ఖాయమని కొవ్వూరు నియోజకవర్గద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, కంటమణి రామకృష్ణ లు అన్నారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గం సత్తాను చాటాలని, దీనిలో భాగంగా ఈనెల 28వ తేదీని తాడేపల్లిగూడెంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కొవ్వూరు జనసేన ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు మాట్లాడుతూ టిడిపి జనసేన లో ఏ పార్టీకి సీటు ఇచ్చిన అందరూ కలిసి పనిచేద్దామని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలన అంతముందించి జగన్ ను ఇంటికి సాగనంపాలన్నారు. ఈ నేపధ్యంలో రెండు పార్టీల కార్యకర్తలు త్యాగాలకు సైతం సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సూరప్పని చిన్ని, సూర్యదేవర రంజిత్, పట్టణ జనసేన అధ్యక్షులు డేగల రాము, మండల పార్టీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ప్రారంభమైన అడవి రాజులు పండుగలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** గిరిజనులు ఆరాధ్య దైవమైన అడవి రాజుల బాబు పండుగలు ఆదివారం నుండి ఏజెన్సీలో ప్రారంభమయ్యాయి. గిరిజన రైతులు ప్రతి ఏడాది ఫిబ్రవరిలో శివరాత్రి అమావాస్య ముందు రథసప్తమి తర్వాత ఏలేశ్వరం మండలం రమణయ్యపేట గ్రామంలో రాజులు బాబు గుడి వద్ద గిరిజనులు రాజులు బాబు సంబరాలు జరుపుకుంటారు. అనంతరంఆది, మంగళ, గురు, శుక్రవారాల్లో గిరిజనులు ఈ పండుగను తమ పొలాల్లో మామిడి చెట్టు, జీడి చెట్ల క్రింద జరుపుకుంటారు. చెట్టు కిందలవకుశల బాణాలు ఏర్పాటు చేసి పెసరపప్పు, బియ్యంతోతయారుచేసిన ప్రసాదాన్ని నైవేద్యంగా పెట్టి ఈ పొలాల్లో, అడవుల్లో తిరిగే తమ కుటుంబానికి ఏ రకమైన ఆపదలు కలుగకుండా రాజులు బాబులు చల్లగా చూడాలని టెంకాయలు కొట్టి వేడుకుంటారు. అలానే కోడెలను కోసి మొక్కులు తీర్చుకుంటాడు.

అనంతరం మధ్యాహ్నం కుటుంబ సభ్యులతో పాటు, బంధువులు గ్రామస్తులు అందరికీ విందు ఏర్పాటు చేస్తారు. రాజవొమ్మంగి పంచాయతీ అప్పలరాజు పేట గ్రామంలో గిరిజన రైతు, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి కేదారి చంద్రరావు అడవి రాజులు బాబు పండుగను ఘనంగా నిర్వహించి కుటుంబ సభ్యులు, బంధువులు గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారికి రాజులు బాబు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జి. సత్య సూర్యకుమారి, కేదారి వీరలక్ష్మి, కేదారి సూర్యనారాయణ, హనుమంతు నూకరాజు, గ్రామస్తులు ఉన్నారు.

## జనసేనలో చేరిన గొల్లప్రోలు దళిత యువకులు





గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు పాపయ్య చావిడి వీధి ఎస్సీ పేట కమ్యూనిటీ హాల్ వద్ద ఆదివారం జనసేన పార్టీ దళిత యువకులు, నాయకులు ఏర్పాటు చేసిన జనసేన పార్టీ బహిరంగ సభకు పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ తంగేళ్ల ఉదయ శ్రీనివాసు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం జీవన అరుంధతీయ సంఘం ఆధ్వర్యంలో గొల్లప్రోలు ఎస్సీ పేటకు చెందిన దళిత యువకులు జనసేన పార్టీ తీర్థం తీసుకున్న యువకులు, మహిళలకు పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ ఉదయ శ్రీనివాసు నాయకులకు కార్యకర్తలకు జనసేన పార్టీ కండువా గప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఉదయ శ్రీనివాసు ప్రసంగిస్తూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అన్ని సామాజిక వర్గాలతో పాటు అణగారిన వర్గాలకు సైతం జనసేన పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని ప్రకటించారన్నారు. టిడిపి జనసేన పొత్తులో భాగంగా రాష్ట్ర పురోగతి, అణగారిన వర్గాలు అభివృద్ధి జనసేన టిడిపిలోనే సాధ్యపడుతుందని శ్రీనివాసు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భవిరిశెట్టి రాంబాబు, రాయవరం సొసైటీ మాజీ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్, పినక వెంకట్రావు, పిల్లా జ్యోతి,పర్ల రాజా, బలిరెడ్డి గంగబాబు పాల్గొన్నారు.

**ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ**

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు నోటీసు**

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానం, చేబ్రోలు గ్రామం, గొల్లప్రోలు మండలం, కాకినాడ జిల్లా నందు దేవస్థానం నకు కాలక్షేప మండపం మరియు రథసాల నిర్మించుటకు రూ.48.00 లక్షలకు షార్ట్ టెండర్ పిలుచుట జరుగుచున్నది. వివరములకు వెబ్ సైట్ www.apeprocurement.gov.in నందు చూడగలరు.

ఇట్లు
కార్యనిర్వాహణాధికారి

# ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్ష




**కొత్తపేట,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదివారం నిర్వహించిన గ్రూప్ 2 పరీక్ష ప్రశాంతంగా సాగింది.స్థానిక బాయ్స్ హై స్కూలు నందు ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం వద్ద సి.ఐ రామ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్.ఐ అశోక్ ప్రతిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.పరీక్ష రాసేందుకు 256 మంది అభ్యర్థులు హాజరవ్వగా, 44 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్ష కేంద్రానికి లైజన్ ఆఫీసర్ గా స్థానిక ఎంపిడివో కె.వాణి,రూట్ ఆఫీసర్ గా ఐ. సి.డీ.ఎస్ పిడి ఝాన్సీ రాణి వ్యవహరించారు.జిల్లా ఎస్పీ శ్రీధర్,కొత్తపేట ఆర్డీవో సత్యనారాయణ,డిఎస్పీ కె.వి రమణలు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.

# గ్రంధాలయంలో సండే స్టోరి టైమ్



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం ప్రధమశ్రేణి శాఖా గ్రంధాలయంలో ఆదివారం గ్రంధాలయాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో సండే స్టోరి టైమ్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్ధులకు కథలు చెప్పడం, పుస్తకాలు చదివించడంతో పాటు ఉపాధ్యాయులు విద్యార్ధులకు కథలుతో పాటు వాటి యొక్క విశిష్టత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది సింగం బుల్లియ్య, గ్రంధాలయ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.


# రూ.కోటి 40 లక్షలతో నిర్మించిన పార్క్ ప్రారంభోత్సవం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఐదు సంవత్సరాలు కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ పార్టీకి అఖండమైన విజయాన్ని అందించాలని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు పిలుపునిచ్చారు. ఆదివారం ఆత్రేయపురం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డితో కలిసి మండల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు, మండల కేంద్రం ఆత్రేయపురంలో రుడా నిధులు కోటీ 40 లక్షల రూపాయలతో నిర్మించిన అల్లూరి సీతారామరాజు పార్కుని, అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించారు. గౌడపాలెం వద్ద ఏర్పాటు చేసిన పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్క్ వద్ద ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రంగనాథరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయము సరిగ్గా లేకపోయిన అభివృద్ధి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేశారని అన్నారు. ప్రతి గృహానికి అమ్మవడి, చేయూత, ఆసరా తదితర పథకాల ద్వారా మహిళలను లక్ష అధికారులుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని అన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని గుర్తించి 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ విజయానికి అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమం అనంతరం ర్యాలి గ్రామం రజకపేటలో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇందుకూరి రామకృష్ణంరాజు, ఎంపీపీ కొండా అన్నపూర్ణ, జడ్పిటిసి బోనం సాయిబాబా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముదునూరి రామరాజు, మాజీ డిసిసిబి డైరెక్టర్ చిలువూరి రామకృష్ణంరాజు, మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, రాష్ట్ర ఔట్సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, శ్రీకన్య అధినేత పెద్దిరాజు, ఎంపిటీసీలు చిలువూరి బాబిరాజు, సరళ ధనలక్ష్మి, సర్పంచులు పాల నాగేశ్వరరావు, వేములు శ్రీనివాస్, గాదిరాజు రామకృష్ణంరాజు, ప్రసాదరాజు, కొల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కానూరు గ్రామంలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహావిష్కరణ



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం కానూరు గ్రామంలో ఫిబ్రవరి 24వ తేదీ శ్రీకృష్ణదేవరాయలు వారి విగ్రహాన్ని నిడదవోలు శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు ఆవిష్కరించారు. కానూరు గణేష్ చౌక్ లో పెండ్యాల వెళ్లే రహదారి ప్రక్కన కానూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన ఈ శ్రీకృష్ణదేవరాయలు విగ్రహావిష్కరణకు అనేకమంది కాపు నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. అతిథులు అందరూ కానూరు కొండాలమ్మ గుడి వద్ద నుండి మోటార్ సైకిల్ ర్యాలీగా భారీగా తరలి వెళ్లి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడుతో పాటు కానూరు కాపు సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు కాపు నాయకులు చీర్ల రాదయ్య రంగా వెంకటేశ్వరరావు, పెరవలి మండల ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్, జడ్పీటీసీ కొమ్మిశెట్టి రామాంజన కిచ్చు, కానూరు గ్రామ సర్పంచ్ భావన మధు పూర్ణ చందు, సలాది కృష్ణమూర్తి కోటిపల్లి మురళీకృష్ణ పిప్పర రవి నందిప శ్రీనివాస చక్రవర్తి కోలా సీతయ్య నాయుడు కొమ్మిశెట్టి రాము అంబటి బ్రహ్మయ్య ఆలం సుబ్బారావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మను దర్శించుకున్న తెలంగాణ ఎమ్మెల్సీ కవిత



**పి.గన్నవరం,మేజర్ న్యూస్ :** మండలంలోని ముంగండ గ్రామంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత ముత్యాలమ్మను దర్శించుకున్నారు. ముంగండ గ్రామంలో నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి నూతన ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అమ్మవారిని దర్శించుకుని చీర, సారే సమర్పించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన కవితను చూసేందుకు స్థానిక ప్రజలు ఆసక్తి చూపారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముంగండ గ్రామంలో ఏళ్ల చరిత్ర ఉన్న ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని పునర్నిర్మించుకోవడం సంతోషకరమైన విషయమని అన్నారు. అమ్మవారి నూతన ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. అమ్మవారి కృపాకటాక్షాలతో తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఉండాలని పూజలు చేసినట్లు ఆమె తనను అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన మహిళలకు పసుపు, కుంకుమ రవికల గుడ్డను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోడరన్ ఫౌండేషన్ ద్వారా రుద్రయ్య చౌదరి గౌరవార్థం వీల్ చైర్స్ బహూకరణ



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** ప్రముఖ విద్యావేత్త, దార్శనికుడు స్వర్గీయ డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి వర్ధంతి సందర్భంగా మోడరన్ ఫౌండేషన్ ద్వారా ఎన్నికల సమయంలో సీనియర్ సిటిజన్స్, ప్రత్యేక అవసరాలు గల ఓటర్ల సౌకర్యార్థం ఉపయెగించే నిమిత్తం ఎనిమిది వీల్ ఛైర్స్‌ను మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి.వి.రావు ఆదివారం మోడరన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీఓ ఎస్. సుధాసాగర్, మునిసిపల్ కమీషనర్ బి.శ్రీనివాసులకు అందజేసారు. ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ సామాజిక సేవా రంగాలలో మోడరన్ ఫౌండేషన్ చేస్తున్న కృషికి రుద్రయ్య చౌదరి భావజాలమే స్ఫూర్తి అని అన్నారు.

ఆర్డీఓ సుధాసాగర్ మాట్లాడుతూ దేశానికి వెన్నెముక వంటి ఎన్నికలలో అవసరార్థులైన ఓటర్లకు ఉపయోగపడేలా జి.వి.రావు వీల్ ఛైర్స్ అందజేయడం అభినందనీయమని, విద్యా రంగంలోనే కాక, సామాజిక సేవారంగంలో కూడా రావు చురుకైన పాత్ర పోషించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పరిపూర్ణమైన ఆశయంతో చేసే సేవ పదిమందికి ఆలంబనంగా నిలవడంతో పాటు మరింతమంది సేవాభావంతో ముందుకు వచ్చేలా చేస్తుందని, అటువంటివారిలో జి.వి.రావు ఒకరిగా ఉంటూ ముందుకు సాగడం ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథ రాజు, మహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రౌతు సూర్యప్రకాశ్రావు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్పర్సన్ మేడపాటి షర్మిలా రెడ్డి లు అన్నారు. చైర్మన్ రుద్రరాజు రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఫండ్స్ రూ.40 లక్షలతో కోనేరు నాలుగు వైపుల విద్యుత్ అలంకారం, పలు అభివృధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆలయ అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేసిందని, మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు ఉన్నారు.

## నేడు ఆర్డీఓ కార్యాలయంలో ప్రజా స్పందన



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ప్రజా స్పందన కార్యక్రమం నిర్వహించబడునని, ఆర్డీఓ కార్యాలయం ఒక ప్రకటనలో భాగంగా తెలిపింది. దీనిలో భాగంగా సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా స్పందన కార్యక్రమం డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల అర్జీదారులు ప్రజా స్పందనకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆర్డీఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## నిర్మాణానికి స్థలం పరిశీలించిన విశ్వరూప్



**అల్లవరం, మేజర్‌న్యూస్ :** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామం దేవరలంక సాపే వారి కాలనీకి రోడ్డు నిర్మాణానికి స్థలం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పి.గన్నవరం వైఎస్ఆర్ పార్టీ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, టౌన్ వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు సంసాని నాని, గ్రామ మాజీ సర్పంచ్ సాపే ధర్మరాజు, బొంతు శ్యాం, పలివెల చిట్టీ, సాపే ఏడుకొండలు, అంబటి శ్రీను, సాపే దుర్గా ప్రసాద్, వైస్సార్సీపీ నాయకులు సాపే వారి కాలనీ యువత పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 26వ తేదీ సోమవారం యధాతధంగా జిల్లా కలెక్టరేట్లో,డివిజన్,మండల స్థాయి స్పందన

.... కలెక్టర్ డా కే.మాధవీలత



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల స్థాయి స్పందన కార్యక్రమం ఫిబ్రవరి 26వతేదీ సోమవారం యధావిధిగా స్పందన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. క.మాధవీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా,డివిజన్, మునిసిపల్, మండల, సచివాలయం పరిదిలో యధాతధంగా స్పందన జరుగుతుందన్నారు. ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు.

రాజమహేంద్ర వరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, అదేవిధంగా డివిజన్ స్థాయిలో ఆర్డీవో,మునిసిపల్ స్థాయిలో కమిషనర్లు, మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి, గ్రామ, వార్డు సచివాలయాల నుంచి ప్రజలు నుంచి సంబంధిత సిబ్బంది స్పందన అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.

## పోలవరం నిర్వాసితులకు "సిద్ధం"గా లేని కాలనీ ఇళ్లు

- అద్దె ఇళ్లలో 3 సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న నిర్వాసితులు
- అద్దెలు చెల్లించలేక, ఉపాధి లేక పస్తులుంటున్నామన్న నిర్వాసితులు



**దేవిపట్నం,మేజర్‌న్యూస్ :** ఒక పక్క మన రాష్ట్రంలో 20 లక్షల ఇళ్ల నిర్మాణం చేసి పేదవాడి సొంత ఇంటి కలను సాకారం చేస్తుంటే, అందుకు విరుద్ధంగా పోలవరం నిర్వాసితులకు గ్రామాలు కాళీ చేసి 3 సంవత్సరాలు కావస్తున్న నేటికి దేవిపట్నం గ్రామానికి పునరావాస ఇళ్ళనిర్మాణం పోయిర్తిచేయలేకపోవడం సంబందిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనడానికి నిదర్శనం.పోలవరం నిర్వాధితులంటే మన ప్రియతమ నేత జగనన్న తండ్రి రాజన్న కలలు గన్న ప్రాజెక్టు అది నిర్వాసితులు.అటువంటి ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు వచ్చింది. అయితే ఆ ఫలాలు మాత్రం నిర్వాసితులకు చేరడం లేదన్నది వాస్తవం.జాతీయ ప్రాజెక్టు అన్న పేరు తప్ప వొరిగింది ఏమీ లేదనే చెప్పాలి.రాష్ట్ర ప్రజల దాహార్తి కోసం ఉన్నఊళ్లను,సొంత ఇళ్లను పొలాలను వదిలి వస్తే నేటికి నడిరోడ్డుమీదే ఉన్నారు. ఒడ్డున చేర్చిన వారేలేకపోయారు.అక్కడి గ్రామాలను ఆదరా బాధరాగ, ప్రత్యామ్నాయం చూపకుండా ముందు చూపులేకుండానే నీరు నిల్వచేసి గ్రామసలను ముంచేసి,కాళీచేయించారు.ఆ నిర్వాసితులకు నేటికి ఉపాధి అవకాశాలు కల్పించలేదు. ఇళ్ళనిర్మాణం పూర్తిచేయ్యలేదు.ఇప్పటికి 3 సంవత్సరాలుగా అద్దెఇళ్లలోనే ఉంటూ అద్దెలు చెల్లించలేని దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.-కాలనీ పనులను పరిశీలించి, సకాలంలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేసిన నిర్వాసితులు... దేవీపట్నం పునరావాస కాలనీ నిర్మాణ పనులు పూర్తి చెయ్యాలని దేవీపట్నం వాసులు డిమాండ్ చేశారు.కాలనీలోతీరుతెన్నులు చూసిననిర్వాసితులు ముందుగా విద్యుత్తు, నీటిసదుపాయం, రోడ్లనిర్మాణం వంటి మౌలిక వసతులు కల్పించి కాలనీఇళ్లను నిర్వాసీతులకుఅందచేయ్యాలన్నారు.ఈకార్యక్రమంలోలంకహరి,గేదెల పెద్దాసుబ్బరావు,రాజమండ్రిమ మణమ్మ, గేదెల చిన సుబ్బారావు,నామ కొండ,సింహాద్రి,పోసిబాబు, తాతబాబు, రొంగక మొదలగు నిర్వాసితులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో 56వ అఖిల భారత ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల ఓపెన్ ఖోఖో టోర్నమెంట్ రాష్ట్రస్థాయి పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పోటీల నిర్వాహక కమిటీ కార్యదర్శి ఊబా జాన్ కెనడి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్ ల నాయకత్వంలో ఈ పోటీలు మూడు రోజులు పాటు జరుగుతుండగా వాటిని పెద్దాపురం నియోజక వర్గ వైసీపీ ఇంచార్జీ దవులూరిదొరబాబు, సీనియర్ వైసీపీ నాయకులు, రాష్ట్ర కార్మిక నాయకులు దవులూరి సుబ్బారావు, ఉండూరు కేటిసి విద్యా సంస్థల నాయకులు ప్రవీణ్ చక్రవర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి లు ప్రారంభించారు. మొదటి మ్యాచ్ గా కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన జట్టులతో పోటీలు ప్రారంభించారు. ప్రధాన పోయిలను సాయంత్రం 6 గంటలకు ఫ్లడ్ లైట్ ల కాంతిలో కొనసాగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు దొరబాబు మాట్లాడుతూ క్రీడాలకు కంచుకోటగా సామర్లకోట అనాది నుంచి ఉందన్నారు. గత కీర్తిని మరలా తీసుకువస్తూ రాష్ట్రస్థాయి పోటీలకు సామర్లకోట వేదికగా చెయ్యడం ఆనందంగా ఉందన్నారు. క్రీడాలను యువ ముఖ్యమంత్రి ఎంతో ప్రోత్సాహస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యకు ఆయన ఎంతో ప్రాధాన్యత నిస్తున్నట్టు చెప్పారు. త్వరలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు సీఎం జగన్ చేయనున్నారు. క్రీడాలో పాల్గొనే క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను కనపరచి జాతీయ స్థాయిలోనూ విజేతలుగా నిలవాలని వారు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పోటీల వివరాలను ఉభయ గోదావరి జిల్లాల ఖోఖో సంఘ కార్యదర్శి కె పట్టాభి రామ్ వివరించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గోకిన సునేత్ర దేవి, వైసీపీ రాష్ట్ర నాయకులు ఆవాల లక్ష్మి నారాయణ, జిల్లా స్పోర్ట్స్ ఆధారిటీ అధికారి, ఖోఖో రాష్ట్ర అధ్యక్షులుటి ఎస్ ఆర్ కె ప్రసాద్, కార్యదర్శి సీతారామరెడ్డి, జాతీయ కోచ్ పోతుల సాయి, గోవిందరాజులు, వార్డు కౌన్సిలర్ పాలిక కుసుమ చంటిబాబు, మున్సిపల్ కో అప్షన్ సభ్యులు సల్లూరి కళ్యాణ్, పి ఆర్ బాలుర ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ స్టీవెన్ కింగ్, మాల మహానాడు నాయకులు లింగం శివ ప్రసాద్, వ్యాయామోపాధ్యాయులు ఎం వెంకటేశ్వర్లు, ఎండివి ప్రసాద్, కౌన్సిలర్ లు పాగా సురేష్ కుమార్, సేపెని సురేష్, రెడ్డి లోవకుమారి, నిర్వాహక కమిటీ నాయకులు, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, 13 జిల్లాలకు చెందిన క్రీడాకారులు పురుషులు, మహిళలు జట్లు పాల్గొన్నారు.


# నేడు స్పందన, డయల్ యువర్ కమిషనర్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు చెప్పారు. నగర ప్రజలు స్థానికంగా ఎదుర్కొనే సమస్యలు, ఇబ్బందులను కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయం ఫోన్ నెంబర్ 0884 2357800కు కాల్ చేసి తెలియజేయ వచ్చునన్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ చెప్పారు. అలాగే 10:30 నుంచి స్పందన కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. డయల్ యువర్ కమిషనర్,స్పందన కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నగరపాలక సంస్థ కార్యాలయం వరకు రాలేని ప్రజలు స్థానికంగా ఉండే సచివాలయాల్లో కూడా సమస్యలు తెలియజేయవచ్చునని కమిషనర్ సూచించారు.

## జనసేన కార్యకర్తలకు భరోసా ఇస్తేనే పార్టీలో కొనసాగుతా..

-భావోద్వేగానికి గురైన జనసేన ఇన్చార్జ్ తుమ్మల బాబు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గంలోని జనసేన కార్యకర్తలకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, పెద్దాపురం నియోజకవర్గంలోని సీటు పొందిన తెలుగుదేశం అభ్యర్థి నిమ్మకాయల చిన్నరాజప్పలు జన సైనికులు అందరికీ భరోసా ఇస్తేనే జనసేనలో కొనసాగుతానని జనసేన పార్టీ పెద్దాపురం ఇంచార్జ్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. పొత్తులలో భాగంగా పెద్దాపురం నియోజకవర్గం తెలుగుదేశానికి సీటు కేటాయించడంతో జనసేన నుంచి సీటు ఆశించిన తుమ్మల బాబు కన్నీటి పర్యంతమయ్యారు.చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ ఏర్పడినప్పుడు నుండి పార్టీని అంటిపెట్టుకొని పని చేయడం జరిగిందని,తదనంతరం పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ ఆవిర్భావం నుండి కూడా పెద్దాపురం నియోజకవర్గం ప్రజలకు సేవ చేసే అవకాశం వస్తుందని నమ్మకంతో పార్టీలో కొనసాగడం జరిగిందని అన్నారు. సొంత ఆస్తులు అమ్ముకుని పార్టీని నడపానే కానీ ఏ రోజు పార్టీ నిర్వహణ కోసం ఎవ్వరి దగ్గర చేయి చాపలేదని అన్నారు. నియోజకవర్గంలోని అనేక మండలాలలో జనసేన పార్టీని నమ్ముకుని కార్యకర్తలు పని చేశారని వారందరికీ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పెద్దాపురం నియోజకవర్గానికి వచ్చి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ఉందని లేదంటే నా కార్యాచరణ త్వరలో ప్రకటిస్తానని తుమ్మల బాబు అన్నారు. ఇప్పటివరకు పార్టీలు నమ్ముకుని ఉన్న ప్రతి జన సైనికుడికి న్యాయం జరగాలని లేదంటే సైనికుల కోసం ఎంతవరకైనా పోరాటం చేస్తానని అన్నారు.అంతకు ముందు నియోజకవర్గంలో తన చేసిన సేవలు ఖర్చుల వివరాలను కార్యకర్తలు అందరికీ ఆయన వివరించారు. కార్యకర్తల తో సమావేశం అంతరం తుమ్మల రామస్వామి (బాబు) కాసింత భావోద్వేగానికి గురయ్యారు.